
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.6 । కనిష్ఠం 21.8



కామారెడ్డి జిల్లా వార్తలు

గురువారం 3 అక్టోబరు 2024

ముగిసిన స్వచ్ఛతాహీ కార్యక్రమం

మద్నూర్, అక్టోబరు 2: ఉమ్మడి మద్నూర్ మండలంలో పక్షం రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ కార్యక్రమం బుధవారం ముగిసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 17 నుంచి గాంధీ జయంతి వరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆయా కాలనీల్లో గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతాహీ నిర్వహించారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో ఆయా గ్రామాల్లోని అపరిశుభ్రంగా ఉన్న స్థలాలను గుర్తించి వాటిని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు మండల కేంద్రంలో ఎంపీడీవో రాణి, గ్రామ కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో..

తీరనున్న ఉపాధ్యాయుల కొరత!

కామారెడ్డి, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరనుంది. ఇటీవల ప్రభుత్వం డీఎస్సీ ఫలితాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయనుంది. ప్రస్తుతం డీఎస్సీలో ఎంపికైన 1:3 ప్రకారం అభ్యర్థుల సర్టిఫికెట్ పరిశీలన, జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కొనసాగుతోంది. ఈ డీఎస్సీ ఫలితాలతో 506 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ కానున్నాయి. ఇదిలా ఉండగా వెల్లడైన ఫలితాల ఆధారంగా ఆశావహులు, వారి ర్యాంకు, మార్కులు, నోటిఫికేషన్‌లో ప్రకటించిన పోస్టులు, రిజర్వేషన్‌ను గణిస్తూ ఉద్యోగ అవకాశాలను అంచనా వేసుకునే పనిలో పడ్డారు. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరి విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందనుంది. అయితే మిగిలిన పోస్టుల భర్తీ కోసం ఇటీవల ప్రభుత్వం ప్రకటించినట్లుగానే మరో విడత డీఎస్సీని కూడా త్వరగా నిర్వహించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

జిల్లాలో వెయ్యికిపైగా ప్రభుత్వ పాఠశాలలు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో వెయ్యికిపైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఈ

- డీఎస్సీ ఫలితాలతో భర్తీ కానున్న ఉపాధ్యాయ పోస్టులు
- ప్రస్తుతం డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు కొనసాగుతున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్
- జిల్లాలో వెయ్యికిపైగా ప్రభుత్వ పాఠశాలలు
- డీఎస్సీ ఫలితాలతో భర్తీ కానున్న 506 పోస్టులు
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగు పడనున్న విద్యా బోధన

ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు లక్ష మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సుమారు 3,777 ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా పలువురు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారు. దీంతో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ కొరతతో పాటు ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కరే టీచర్ మిగిలారు. అయితే విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. డీఎస్సీ ఫలితాలు వెలువడటంతో నూతన ఉపాధ్యాయులు త్వరలో విధుల్లో చేరనుండగా ఇటీవల 2008 డీఎస్సీలో అర్హత సాధించిన వారిని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా తీసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

506 మందికి ఉద్యోగాలు

చాలా సంవత్సరాల తరువాత రాష్ట్రంలో 11 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఈ సంవత్సరం మార్చిలో నోటిఫికేషన్ జారీ చేసింది. జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించింది. జిల్లాలో సుమారు 1,151 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా ప్రభుత్వం మాత్రం 506 పోస్టుల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ జారీ చేసింది. వీటికి సుమారు 10వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకుని పరీక్షలు రాశారు. విద్యాశాఖ వెల్లడించిన ఆధారంగా కామారెడ్డి జిల్లాలో 506 మంది నూతన ఉపాధ్యాయులు రానున్నారు. ఉద్యోగాలు లభించే అదృష్ట వంతులు ఎవరో మరో నాలుగు రోజుల్లో తేలనుంది.

భర్తీ కానున్న పోస్టులు సబ్జెక్టుల వారీగా

రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో 506 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనుంది. సబ్జెక్టుల వారీగా చూస్తే లాంగ్వేజ్ పండిట్ (హిందీ)-5, మరాఠి-3, తెలుగు-6, ఉర్దూ-1,), పీఈటీ (తెలుగు-5, ఎస్ఏ జీవ శాస్త్రం-16, ఇంగ్లీష్-13, హిందీ-9, మరాఠి-1, తెలుగు-17, ఫిజికల్ ఎడ్యుకేషన్-3, ఫిజికల్ సైన్స్-8, సాంఘిక శాస్త్రం -40, ఉర్దూ-2, తెలుగు-10, ఉర్దూ-2, స్పెషల్ ఎడ్యుకేషన్ తెలుగు-11, ఎస్జీటీ (మరాఠి-11, తెలుగు-272, ఉర్దూ-35, స్పెషల్ ఎడ్యుకేషన్ తెలుగు-36.

రిజర్వేషన్ల వారీగా ఇలా..

విద్యాశాఖ అధికారులు జిల్లాల వారీగా ఫలితాలను వెల్లడించగానే అభ్యర్థులు వారికి వచ్చిన ర్యాంకులు, మార్కుల ఆధారంగా రిజర్వేషన్లు పోగా ఉద్యోగం వస్తుందా, రాదా అనే లెక్కల్లో మునిగారు. జిల్లాలో మొత్తం 506 పోస్టులను ఆయా రిజర్వేషన్ల వారీగా భర్తీ చేయనున్నారు. ఇందులో ఓసీకి -163 పోస్టులు కాగా బీసీ (ఎ)-43, బీసీ (బీ)-38, బీసీ (సీ)-8, బీసీ(డీ)-22, బీసీ (ఇ)-14, దివ్యాంగుల కోటాలో 28, ఎస్సీ కోటాలో 85, ఎస్టీలకు 45, ఈడబ్ల్యూఎస్ కోటాలో 43, క్రీడా విభాగంలో 5, రిటైర్డ్ ఆర్మీ కోటలో 12 పోస్టులు భర్తీ చేయనున్నారు. డీఎస్సీలో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం నియామక పత్రాలను అందజేయనున్నారు.



నాగిరెడ్డిపేటలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న యువకులు

విద్యుత్ స్తంభాల ఏర్పాటులో ఇష్టారాజ్యం

- నాగిరెడ్డిపేటలో రాస్తారోకో నిర్వహిస్తున్న యువకులు

నాగిరెడ్డిపేట, అక్టోబరు 2: జాతీయ రహదారి (ఎన్‌హెచ్765డీ) విస్తరణ పనుల్లో భాగంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అందరికీ ఒకే రకమైన న్యాయం చేయాలంటూ స్థానిక యువకులు బుధవారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో బోధన్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఇరువైపులా 15 మీటర్ల దూరంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా, కొందరు పలుకుబడిదారుల భవనాల వద్ద 14మీటర్లకే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ మేరకు ఆర్డీవోకు విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో అందరికీ ఒకేలా న్యాయం జరగాలని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, ఎం.డి. ఫరీద్, వంశీకృష్ణగౌడ్, కాంతం, శ్రీనివాస్‌గౌడ్, సంజీవరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ..

గాంధీ మార్గంలో నడవాలి!

కామారెడ్డి, అక్టోబరు 2: (ఆంధ్రజ్యోతి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక గంజ్‌రోడ్‌లోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియలు నివాళు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీమార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, మున్సిపల్ కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అహింసతో స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత మహాత్మునిదే..

మహాత్మాగాంధీ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధూశర్మ గాంధీ చిత్రపటానికి పూలుచల్లి నివాళ్లు అర్పించారు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి అహింస సత్య మార్గంలో ముందుకు సాగాలన్నారు. గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని తెలిపారు. స్వతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. భారతావనికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని సూచించారు. గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. నరసింహారెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ మదన్‌లాల్, ఏఆర్ డీఎస్పీ యాకుబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జార్జ్, ఏఆర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కామారెడ్డిలో గాంధీ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

గాంధీజీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి

బాన్సువాడ: జాతిపిత, మహాత్మాగాంధీ చూపిన అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ సామ్రాజ్యాన్ని సత్యాగ్రహం ద్వారా ఆయన దేశాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



బాన్సువాడలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ఎల్లారెడ్డిలో..

మున్సిపల్ చైర్మన్ ఎవరో?

- మున్సిపాలిటీలో 8 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు
- నలుగురే బీఆర్ఎస్ కౌన్సిలర్లు
- చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోనున్న కాంగ్రెస్ పార్టీ
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డి, అక్టోబరు 2: ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బల్దియాలో ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్ చైర్మన్ పదవి కాలం మూడు నెలలే ఉన్నప్పటికీ చైర్మన్ పదవిని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు పోటీ పడుతున్నారు. దాదాపు ఒక కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్ ఖాయమని తెలిసింది. ఆయననే అధికార పార్టీ కౌన్సిలర్లు ఆయననే చైర్మన్‌గా ఎన్నుకునే అవకాశాలు ఉన్నాయి. ఎమ్మెల్యే సైతం ఆయనకే మద్దతు తెలుపనున్నట్లు తెలిసింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నికకై అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఈ ఎన్నిక ప్రక్రియను గురువారం నిర్వహించనున్నారు.



మొత్తం 12 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం జరిగింది ఇలా...

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 12 మంది కౌన్సిలర్లు ఉండగా గతంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ కుడుముల సత్యనారాయణ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యే సురేందర్ ఓటమి చెందడంతో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందుకు నిరసనగా టీఆర్ఎస్ కౌన్సిలర్లు అదేరోజు అప్పటి కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు అవిశ్వాసం పెడుతున్నట్లు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసు అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మే 18న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా 11 మంది కౌన్సిలర్లు ఓటు వేశారు. అయితే చైర్మన్ సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. చైర్మన్‌పై అవిశ్వాస ఫలితాన్ని వెల్లడించవద్దని కోర్టు స్టే విధించింది. అయితే దీనిపై కౌన్సిలర్లు సైతం హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన తరువాత జూలై 3న హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. జూలై 10న రిటర్నింగ్ అధికారి ఎన్నికల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారు. దీంతో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ పదవి కోల్పోయారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్లు చేరడంతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో 8 మంది కౌన్సిలర్లు ఉండటంతో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం. బీఆర్ఎస్‌లో నలుగురే కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారు.

వైద్యులను నియమించాలని..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట గ్రామస్థుల ధర్నా

సదాశివనగర్, అకోబరు 2: మండలంలోని ఉత్తనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను నియమించాలని గ్రామస్థులు బుధవారం ఆందోళన నిర్వహించారు. గ్రామస్థులు మాట్లాడుతూ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎందుకని గ్రామస్థులు మండిపడ్డారు. పదిహేను రోజులుగా వైద్యులు అందుబాటులో లేకపోవటంతో అనారోగ్యంతో రోగులు ఆసుపత్రికి వస్తే వైద్యం అందకా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకున్నవారే లేరని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఆసుపత్రిలో వైద్యులను నియమించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గంట పాటు ఆందోళన నిర్వహించి విరమించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మెన్ నరెందర్‌రావు, మాజీ సర్పంచ్ సాయవ్వ నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్థులు

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంగీత 70 - ఆర్.సి.పురం	ఈశ్వర్ 70 - అత్తాపూర్
11.00,2.30,6.00,9.30	11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్	శివశక్తి 70ఎంఎం - కాప్రా
11.15,2.45,6.30,10.00	11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.00,2.30,6.00,9.30	11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45

జీఎస్ఎమ్ - మదీనగూడ
8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00

శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,2.55,3.20,3.50,4.10,6.15

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · మెదక్ · ఖమ్మం · మహబూబ్‌నగర్ · నల్గొండ · కరీంనగర్ · రంగారెడ్డి · రాయచూర్

హిందీ వర్షన్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

జీఎస్ఎమ్ - మదీనగూడ 2.00pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00am	ఏంక్లేవ్ మాల్ - అత్తాపూర్ 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm	ఏంజెలర్ సినీస్క్వేర్ - నార్సింగి 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.10am	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.20pm

ఎస్.వి.జి ఎ/సి - వరంగల్	బృందావన్ - ఆర్మూర్	భువనేశ్వరి - బిజా	వెంకటరమణ - జడ్చర్ల
వేణుమాల్ - నిజామాబాద్	రామ ఎ/సి - వనపర్తి	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	తిరుమల - గద్వాల్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస - నర్సాపూర్	శ్రీదేవి 70 - కొత్తకోట	మిరాజ్ - రాయచూర్


SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

రేపే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
11.00,2.00,6.00,9.00	11.15,6.15	11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	తాకుర్యారి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
11.00,2.00,6.00,9.00	2.15,9.15	11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మంత్రామాల్ - అత్తాపూర్	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	10.30,1.45,7.55,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
9.45,12.45,4.35,7.30,10.45	సుధా - శాలిబండ	బిఓఆర్ మాల్ - కూకట్‌పల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	10.30,2.30,4.50,11.10	యూనివర్సల్ - అమీర్‌పేట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	11.00,4.30,7.45,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	11.10,4.40,7.50,11.05	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	11.00,1.00,4.00,10.45
గలేరియా - పంజాగుట్ట	10.05,1.10,4.15,7.25,10.30	ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
బికావ్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	10.00,4.00,10.30
పివిఆర్ - ఎర్రమంజిల్	10.45,1.40,4.35,7.30,10.45	

మిఠాయి దుకాణంలో తనిఖీలు

బీర్కూర్, అక్టోబరు 2: మండల కేంద్రంలోని మిఠాయి దుకాణంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. బీర్కూర్ మండల కేంద్రంలోని ఓ మిఠాయి దుకాణంలో బూజు పట్టిన స్వీట్లు, నిల్వ ఉన్నవి, వెంట్రుకలు ఉన్న వాటిని విక్రయిస్తున్నారని స్థానిక యువకులు రెండు రోజుల క్రితం సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్డీసీసీ ప్రోగ్రాం అధికారి శిరీష, బీర్కూర్‌కు విచ్చేసి స్వీట్ హోమ్‌లో తనిఖీలు చేపట్టారు. స్వీట్ల తయారీలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, క్వాలిటీ పదార్థాలు మాత్రమే విక్రయించాలని సూచించారు. బూజు పట్టిన నిల్వ ఉన్న పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ (ఒక రోజు మాత్రమే)
11.00,2.00,6.00,9.00

- ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
- ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
- పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
- పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
- జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.30am
- నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.40am
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
- సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
- ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
- శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
- మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
- మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
- టివోలి - సికింద్రాబాద్ 4.35pm
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45pm
- జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

BGM STUDIO RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.50pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీ చైర్మన్

ఖిల్లా, అక్టోబరు 2: దివ్యాంగుల మధ్య మహాత్మ గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీలతో పాటు తన పుట్టిన రోజును జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని నగరంలోని మారుతీనగర్‌లోగల స్నేహసొసైటీ ఫర్ రూరల్ కన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ప్రధాన భూమిక పోషించి అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్ముడు గాంధీజి అని ఆయన జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామని, అదేవిధంగా దేశ రెండో ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతిని కూడా ఒకేరోజు జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రమణారావు, మాజీ పిపి మధుసూదన్‌రావు, తెలంగాణ శంకర్, అమరేందర్‌రావు, శేఖర్‌రావు, శ్రీధర్‌రావు, మాయావర్ రాజేశ్వర్, అంజయ్య, మనోహర్‌రావు, స్నేహసొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తీర్ణాధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న విస్తీర్ణాధికారులు

డిచ్‌పల్లి,అక్టోబరు 2: దేశంలో అన్ని రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ విస్తీర్ణాధికారులు బుధవారం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వం కనికరం లేకుండా రోజువారి కార్యక్రమాలు క్రాప్ లోన్ పంట రుణాలకు రాని వారి కుటుంబ సభ్యుల నిర్ధారణ , క్షేత్ర స్థాయి వరి పంటలకు వివిధ తెగుళ్ల ఆశిస్తున్న క్షేత్రాలను పరిశీలిస్తు రైతులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందని విస్తీర్ణాధికారులు తెలిపారు. పీఎం ఈకేవైసీ ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పంటల పంట కోత ప్రయోగాలె రైతు బీమా వంటి రోజు వారి పనులు చేస్తూ ఉన్న తమని అబ్సెంట్ కింద పరిగణిస్తూ ఉండటాన్ని నిరస నగా ఈ రోజు అన్ని రైతు వేదికల్లో నిరసన తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కమ్మర్‌పల్లిలో వీధులను శుభ్రం చేస్తున్న ప్రత్యేక అధికారి ఎంపీడీవో



మొక్కలను నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య

సుభాష్‌నగర్, అక్టోబరు 2: నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవా ర్యాలీ నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ దండు నీతూకిరణ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లకు,సానిటేషన్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, అదనపు కమిషనర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

● గిరిరాజ్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

నిజామాబాద్ అర్బన్: గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్, సీబీసీ, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సఫాయి పారిశుధ్య కార్మికులను సన్మానించారు. దుబ్బ ఏరియాలో జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, సీబీసీ ఎఫ్‌పివో ధర్మా నాయక్, జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్, తదితరులు పాల్గొన్నారు.

● డిచ్‌పల్లిలో స్వచ్ఛత ర్యాలీ

డిచ్‌పల్లి: ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డిచ్‌పల్లి ఆధ్వర్యంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఈటీఐ నుంచి డిచ్‌పల్లి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణ శివాలయం చుట్టూ పక్కల పిచ్చిమొక్కలు తొలగించారు. సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ ప్రతీ రోజు స్వచ్ఛ భారత్ చేయాలని ప్రతీ ఒక్కరు తమ ఇంటి చుట్టూ పక్కల ఆఫీస్ కార్యాలయాల దగ్గర చెత్త చెదరాలు ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని చెప్పారు. అక్టోబరు స్వచ్ఛత కార్యక్రమాలు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు చేపట్టాలని భారత ప్రధాన మంత్రి మోదీ పిలుపునిచ్చారన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది, భాగ్యలక్ష్మీ, రామకృష్ణ, నవీన్, రాజు, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: ప్రభుత్వం అమలు పర్చిన స్వచ్ఛ తాహీ సేవాకార్యక్రమాలు ముగింపు సందర్భంగా బుధవారం కమ్మర్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల అధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం గ్రామాలలో స్వచ్ఛతాభారత్‌లో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టారు స్వచ్ఛంద సంస్థలు, జిపి పారిశుధ్య కార్మికులతో కలిసి ప్రత్యేక అధికారులు, పంచాయితీ సిబ్బందితో కలిసి ప్రత్యేక అధికారులు సైతంగ్రామాల్లో వీధులు శుభ్రం చేశారు. కమ్మర్‌పల్లి, నాగాపూర్ గ్రామాలలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో రాజాశ్రీనివాస్, కార్యదర్శులు శాంతికుమార్, కాందేశ్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

● ఆర్మూర్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని 35వార్డు హు స్నాబాద్‌గల్లీలో బుధవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్ మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీఒక్కరు తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుం దామన్నారు. చెత్తను రోడ్లపై పారవేయకుండా మున్సిపల్ వాహనంలో వేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నా, కమిషనర్ రాజు, కౌన్సిలర్‌లు ఆకుల శ్రీనివాస్, ఇంతియాజ్, రింగుల భూషన్, తలారీ చందు, సానీటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, పూర్ణమౌళి, శేఖర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు గాంధీజీ అడుగు జాడల్లో నడవాలి



బోధన్‌లో శ్రమదానం నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,అక్టోబరు 2: ప్రతి ఒక్కరు మహాత్మ గాంధీ అడుగు జాడల్లో నడవాలని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నారు. బుధవారం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని గాంధీ పార్కుతో పాటు ఆజాంగంజ్‌లో గల గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ పార్కులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రినగర్‌లో గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి జాతిపిత మహాత్మ గాంధీ సేవలు మరువలేనివన్నారు. గాంధీజీ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో పయణిస్తూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దాము, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, కౌన్సిలర్‌లు శరత్ రెడ్డి, డబ్బు, పిట్ల సత్యం, శ్రీకాంత్ గౌడ్, ఇంద్రకరణ్, జావీద్, అబ్దుల్లా, అశ్వక్, ఖదీర్ ఖాన్, అల్లె రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, ఇలియాజ్ తదితరులున్నారు.

● మండలంలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

ఎడపల్లి: మండలంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ కూడలిలోగల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, నాగరాజు గౌడ్, ప్రేమ్‌దాస్, కాంగ్రెస్ నాయకులు ఆకారం సాయిలు, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మహాత్ముడు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో వెంకటేష్, సూపరిండెంట్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి, నర్సయ్య, మౌలానా, సురేష్‌పటేల్, ఖుద్దుస్, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పలువురు నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జక్కం అశోక్, డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న, మాజీఎంపీపీ గిర్మాజీ గంగాధర్, మైనారిటీ నాయకులు అంజాద్, నసీర్, మాజీఉపసర్పంచ్ సొక్కయి గంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోబిడె శ్రీధర్, కడపటి రమేష్, అర్గుల రమేష్, మామిడి రమేష్, నర్సగౌడ్, విక్రంగౌడ్, నరేష్, సుధం, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో మహాత్మగాంధీ జయంతి సందర్భంగా బుధవారం గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గాంధీజి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. సత్యాగ్రహం, అహింసా చేసుకొని స్వాతంత్ర్య పోరాటం చేసిన మహానీయుడని కొనియాడారు.

వేల్పూర్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెహ్రూ, భూమన్న, రాజేందర్, మండల బోజన్న, మోహన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లగిశెట్టి భాను చందర్, కార్యదర్శి ఉత్తురు గంగాధర్, నోముల సతీష్, అనిల్, రాజు, సునీల్, శరత్, మనోహర్, శ్రీనివాస్, రాజయ్య, విరాట్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామసభలో పంచాయతీ అధికారులను నిలదీసిన గ్రామస్థులు

ఎడపల్లి, అక్టోబరు2: ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామ పంచాయితీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న పాండును విధుల నుండి తొలగించడంతో బుదవారం నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు గ్రామ కార్యదర్శి రమేష్ నాయక్‌ను నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొందరు కావాలనే కారోబార్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని, అధికారులు విచారణకు వచ్చిన సమయంలో వారే వివరణ ఇవ్వడంతో కారోబార్‌ను తొలగించాలని డీపీఓ ఆదేశాలు ఇచ్చారన్నారు. గ్రామంలో కొందరు అతనిపై కక్షకట్టి తప్పుడు ఆరోపణలు చేశారని, గ్రామ సభలో ఆయనపై వచ్చిన ఆరోపణలు నిరూపన కాలేదని తిరిగి మరలా ఆయనను విధులలోకి తీసుకోవాలని డిమాండు చేస్తూ గ్రామస్థులు తీర్మానం చేశారు.

ఏర్గట్ల అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమం

ఏర్గట్ల,అక్టోబరు 2: మండల కేంద్రంలోని అయప్ప స్వామి ఆలయంలో బుధవారం రోజున అన్నప్రసాద కార్యాక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా అయప్ప సేవా సమితీ సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నప్రసాదానికి గ్రామానికి చెందిన రాజరాజేశ్వర సానిటరీ బద్దం శ్రీనివాస్‌రెడ్డి లావణ్య దంపతులు దాతగా వ్యవహరించినందుకు వారికి జ్ఞాపికను అంద జేశారు. ఈ కార్య క్రమంలో గుల్లె రాజేశ్వర్, కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, బద్దం ప్రభాకర్, సోమ లింగారెడ్డి, వెంకటేష్, రొక్కెడ మోహన్, రాజారం నవీన్ భక్తులు పాల్గొన్నారు.

డిజిటల్ హెల్త్ కార్డుల కోసం సాంపల్లి గ్రామం ఎంపిక

డిచ్‌పల్లి,అక్టోబరు 2: నిజామాబాద్ రూరల్ నియోకవర్గంలోని డిచ్‌పల్లి మండలం సాంపల్లి గ్రామాన్ని కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డుల కోసం ఎంపిక చేసినట్లు ఇన్‌చార్జ్‌డీపీవో శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సాంపల్లిలో సర్వే ప్రారంభించారు. 5రోజుల పాటు చేయనున్న సర్వేపై మంగళవారం నడిపల్లి పంచాయితీ కార్యాలయంలో సిబ్బందికి ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ గ్రామంలో 198 కుటుంబాలు ఉన్నాయని వీరందరికి సంబంధించిన పూర్తి వివరాలు మొబైల్ యాప్ ద్వార ఆన్‌లైన్ సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, డీటీ శ్రీకాంత్, పర్యవేక్షకులు నివేదిత, కార్యదర్శి కిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఎడపల్లి, అక్టోబరు2: ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా అలయ 14వ వార్షికోత్సవ వేడుకలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో చివరి రోజైన బుదవారం రోజున అలయంలో భక్తులు ఉదయం నుండి సాయినామ స్మరణ, సాయి సచ్చరిత పారాయణం, చేస్తూ భజనలు చేశారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అలయ వ్యవస్థాపకులు పారితోషికం అందించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం వేళ సాయిబాబా చిత్రపటాన్ని గ్రామ పురవీధుల గుండా భక్తులు ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ, బోదన్ ఏసీపి శ్రీనివాస్, కంజర్ సవిత, కంజర్ రామకృష్ణ, శ్రీలత, భక్తులు తదితరులు ఉన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడి సభను జయప్రదం చేయాలి

బోధన్‌రూరల్,అక్టోబరు 2: ఈ నెల 4వ తేదిన నిర్వహించే కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని రైస్‌మిల్లు అసోసియేషన్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి మొదటి సారి జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా చేపట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజారెడ్డి, బోధన్, సాలూర మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నారవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, అల్లె రమేష్, పాషా మొయినోద్దీన్, నాయకులు శరత్ రెడ్డి, దాము, డబ్బు, శ్రీకాంత్ గౌడ్, పిట్లసత్యం, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడి స్వాగత ర్యాలీ ఏర్పాటు చేయాలి

మోర్తాడ్, అక్టోబరు2: ఈనెల 4న పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ పార్టీ పగ్గాలు చేపట్టి తొలిసారి జిల్లాకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరులతో మాట్లాడారు.బీసీ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆదారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. హైడ్రాపై ప్రతిపక్షాలు డ్రామాలు ఆడుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను మాత్రమే కూల్చివేస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వర్షకాలంలో వరదప్రభావం నుంచి జరిగే విపత్తులను తప్పించుకోవచ్చని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహసోపేత నిర్ణయామని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్ల వర్షాకాలం వరదల వల్ల సీటి మొత్తం జలమయం అవుతుందని, దీన్ని రక్షించుందుకే హైడ్రా నిర్ణయం తీసుకున్నారని వేణుగోపాల్ వివరించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాలేశ్వరం, ఇతర ప్రాజెక్టుల పేరుతో దోచుకోవడంలేదని అన్నారు. గత ప్రభుత్వాలు మూసీ ప్రక్షాళన చేస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో వాగ్దానాలు చేసిన ముందడుగు వేయలేకపోయారని ఆరోపించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల అధ్యక్షులు ముత్యాల రాములు, దేవారెడ్డి, శ్రీనివాస్, దేవేందర్, మహిపాల్, పుప్పాల అశోక్, కుదురుపాక ప్రవీన్, అనిల్, సురేష్, సాయిరెడ్డి, గంగనర్సయ్య, గడ్డం అనిల్, జైడి చిన్న గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ సరస్వతీ విద్యా మందిర్

భీమ్‌గల్, అక్టోబరు2: పట్టణ కేంద్రంలోని కృషి హైస్కూల్ మైదానంలో 63వ ఎస్‌జీఎఫ్ భీమ్‌గల్ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడలలో సరస్వతి విద్యా మందిర్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పీఈటీ నరేష్, గంగాధర్‌లు, విద్యార్థులను బుధవారం పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ బసంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు నర్సయ్య, మనోహర్, అర్వింద్ కుమార్, పాఠశాల ప్రధానచార్యులు రాస రవికుమార్, అడ్మిని స్ట్రేషన్ ఆఫీసర్ నర్సారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లాస్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ పోటీ

ముప్కాల్, అక్టోబరు2: మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలు నిర్వహించినట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కె.గంగాధర్ తెలి పారు. ఈ పోటీల్లో 16జట్లు తలపడగా కిసాన్‌నగర్ జట్టు విజేతగా నిలిచినట్టు వారు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతు లు ప్రదానం చేశారు. పోటీలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 3నుంచి 8వ తేదీ వరకు కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్స్ అకాడమి సభ్యులు అంజయ్య, ఫిజికల్ డైరెక్టర్ రాజ్‌కుమార్, పీఈటీ అనిల్, సంజీవ్, ప్రేమ్, గంగామోహన్, అర్వింద్, యదగిరి, సాయిలు, హరీష్, శీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు వర్సిటీ సెర్చ్ కమిటీ సమావేశం

డిచ్‌పల్లి, అక్టోబరు 2 టీయూతో పాటు రాష్ట్రం లోని 10యూని వర్సిటీల వైస్ చాన్స్‌లర్‌ల పోస్టుల భర్తీలో భాగంగా నేడు, రేపు సెర్చ్ కమిటీ ల సమావేశాలు హైదరాబాద్‌లోని ఉన్నత వి ద్యామండలి కార్యాలయంలో జరగనున్నాయి. వీసీ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేసన్ జారీ చేసింది.ఈ పోస్టుల కోసం ఇప్పటికే అధ్యాపకులు దరఖాస్తులు చేస్తున్నారు.వర్సిటీ వారిగా ఏర్పాటు అయిన సెర్చ్ కమిటీలు ఈదరఖాస్తులు పరిశీలించి ముగ్గురు పేర్లతో జాబితాను ప్రభుత్వానికి సమర్పించనుంది. ప్రభుత్వం ఆయా పేర్లను పరిశీలించి గవర్నర్ ఆమోదంకు పంపించనున్నారు.గవర్నర్ ఆమో దంతో వీసీల నియామకం పూర్తికానంది, సెర్చ్‌కమిటీల సమావే శం 15రోజుల పాటు నియామకాలను పూర్తి చేయాలని ప్రభు త్వం భావిస్తుంది.

ఆలూర్‌లో రక్తదాన శిబిరం



ఆలూర్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు2: ఆలూర్ మండల కేంద్రంలో మాఊరు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. స్వచ్ఛంద సేవ సంస్థ 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 60మంది యువకులు రక్తదానం చేశారు. రానున్న రోజుల్లో హెల్త్ క్యాంప్‌లు, సేవ కార్యక్రమాలను నిర్వహిస్తామని మాఊరు స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు ఆంజనేయులు, చిన్నపోతన్న, డాక్టర్ సాంకేత్, వినయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, మాఊరు స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు నారాగౌడ్, రమేష్, అరుణ్, మాజీఎంపీటీసీ మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, నవనీత్, తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

డొంకేశ్వర్, అక్టోబరు2: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కలిసి అభినందించారు. కలిసిన వారిలో సీనియర్ నాయకులు బాపురావు, మాజీ సర్పంచ్‌లు దేవన్న,బట్టు సంజీవ్, హరిదాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

ఖిల్లా,అక్టోబరు 2: నగరంలోని రెండో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు ఎదుట హాజరుపర్చినట్లు ఎస్సై యాసిర్ అరాఫత్ తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మేరకు బర్కత్‌పుర కాలనీలో నివాసం ఉంటున్న అఫ్రోజ్, మునీఫ్ ఖాన్‌లు చిన్న చిన్న ప్యాకెట్లు చేసి గంజాయిని విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. వీరు నాందేడ్‌కు చెందిన ఖరీం అనే వ్యక్తి నుంచి గంజాయిని కొనుగో లు చేసి నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో అమ్ముతున్నారని విచారణలో తేలిందన్నారు.వీరివద్ద నుంచి మూడు ఫోన్‌లు, ఒక బైక్ స్వాధీ నం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి విక్రయా లు కొనసాగిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వరదబాధితుల సహాయార్థం విరాళం

ఎడపల్లి, అక్టోబరు2: ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో గల ఇమేజ్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధికి నిజామాబాద్‌లోని గాంధీ చౌక్ వద్ద గాంధీ జయంతి సందర్భంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు పాఠశాల మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.16 వేల 116 చెక్కును అందజేశారు. మహాత్మా గాంధీ వేషధారణలో ఉన్న ఇద్దరు చిన్నారులను కలెక్టర్ దగ్గరకు తీసుకుని వారిని, పాఠశాల సిబ్బందిని ఆయన అభినందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం తమ పాఠశాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి రోజున అనాథ ఆశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు నగదు రూపేణా, వస్తు రూపేణా విరాళాలు అందిస్తున్నామని, ఈ సంవత్సరం ఖమ్మం జిల్లాలో వరదల వల్ల నష్టపోయిన వరదబాధితుల సహాయార్థం విరాళం అందజేశామని, 15 సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మహాలయ అమావాస్య

● పితృదేవతలకు తర్పణాలు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 2:జిల్లా వ్యాప్తంగా బుధవారం మహాలయ అమావాస్యను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మృతి చెందిన తల్లిదండ్రులకు తర్పణాలు వదలడం శ్రేష్టమని పండితులు పేర్కొనడంతో ఆలయాల్లో నదీతీర ప్రాంతాల్లో పితృదేవతల పేరిట తర్పణాలు వదిలిపిండప్రధానాలు చేశారు.పితృదేవతలకు నిర్వహించే పుణ్యయజ్ఞం కార్యక్రమం కావడంతో భక్తులతో నదీతీర ప్రాంతాలైన కందకుర్తి, బాసర,తుంగిని,కోస్లి, ఉమ్మెడ తదితర ప్రాంతాలు సందడిగా మారాయి.

● భక్తులకు అన్న ప్రసాదాల అందజేత...

మహాలయ అమావాస్యను పురస్కరించుకొని పలు చోట్ల అన్నప్రసాదాలను నిర్వహించారు. మరణించిన తల్లిదండ్రుల పేరిట పేదలకు అన్నప్రసాదాలను అందజేశారు. జిల్లా కేంద్రంలోని వర్నిరోడ్‌లోగల అమావాస్య అన్నదాన కమిటీ, కిసాన్‌గంజ్‌లోని అన్నదాన కమిటీ, గాజుల్‌పేట్‌లోని నల్లహనుమాన్ ఆలయంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఇంద్రా వినోద్, బిక్షపతి, శ్రీనివాసులు, తెలంగాణ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్‌గుప్త, గంగాధర్, భాస్కర్, మల్లేష్, లక్ష్మణ్, వంశీధర్, మధు, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

ముప్కాల్, అక్టోబరు2: కనక దుర్గా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. బాల్కొండ, ముప్కాల్ మండలాల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో మండపాలను సిద్దం చేసుకున్నారు. ప్రతీఏటా అశ్వయుద్ధ నుంచి నవమి వరకు తొమ్మిది రోజులు అమ్మవారు తొమ్మిది రూపాల అలంకరణలో పూజలు అందుకోనున్నారు. మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరి దేవిగా పూజలందుకోనుంది. ప్రతీరోజు మహిళలు భక్తిశ్రద్ధలతో పూ జలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మండపాలను రంగురంగుల విద్యుత్‌దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.

జక్రాన్‌పల్లిలో డీజేల నిషేధం

జక్రాన్‌పల్లి, అక్టోబరు2: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనెవర్ ఆదేశాల మేరకు జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో డీజేలనిషేధం విధించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

ముప్కాల్: బాల్కొండ ఉమ్మడి మండలం పరిధిలోని అనుమతి లేకుండా డీజేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఉమ్మడి మండలాల డీజే నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ డీజే నిర్వాహకుడు లైసెన్స్ తీసుకోవాలని డీజే పెట్టాలన్న తమ అనుమతి తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో మూడు మండలాల సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు నరేష్, రజనీకాంత్, పాల్గొన్నారు.


బాన్సువాడలో పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ సలహాదారు పోచారం

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

● ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ, అక్టోబరు 2 : రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నూతన షెడ్డును త్వరితగతిన పండ్లను చేపట్టి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిరక్ష్యం వహించరాదని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ శిబిరానికి తరలివెళ్లిన యువకులు


ఉమ్మడి మద్నూర్ మండలం నుంచి తరలి వెళ్లిన యువకులు

మద్నూర్, అక్టోబరు 2: ఉమ్మడి మద్నూర్ మండలం నుంచి కామారెడ్డిలో నిర్వహిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రాథమిక శిక్ష వర్గకు యువకులు తరలి వెళ్లారు. దసరా సెలవులను పురస్కరించుకుని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వారం రోజుల పాటు నిర్వహించే శిక్షణ శిబిరానికి బయలుదేరి వెళ్లారు. యువకులకు యోగ, కరాటే, శారీరకకు సంబంధించిన శిక్షణతో పాటు అధ్యాత్మిక ప్రవచనాల గురించి నిర్వహిస్తున్న శిబిరానికి ఉమ్మడి మద్నూర్ మండలం నుంచి 20 మంది స్వయం సేవకులు తరలివెళ్లారు. ప్రతి సంవత్సరం దసరా సెలవుల్లో యువకుల కోసం ప్రత్యేకంగా ప్రాథమిక శిక్ష వర్గ నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడంతో ఆయా మండలాల నుంచి యువకులు శిక్షణ శిబిరానికి తరలివెళ్లారు.

కంఠం కృష్ణకు డాక్టరేట్


గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంటున్న కంఠం కృష్ణ

దోమకొండ, అక్టోబరు 2: ప్రతిష్ఠాత్మకమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వావిద్యాలయం నిర్వహించిన 24వ స్నాతకోత్సవంలో దోమకొండకు చెందిన కంఠం కృష్ణకు డాక్టరేట్ పట్టా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అందజేశారు. నిజామాబాద్ జిల్లా నవళలు, సామాజిక విశ్లేషణ అనే అంశం మీద ఆచార్య గండ్ల అరుణకుమారి పర్యవేక్షణలో కృష్ణ పీహెచ్‌డీ పూర్తి చేశారు. గతంలో 292లో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఐఎంఏలో ప్రతిభ కనబరించినందుకు బంగారు పతకాన్ని అందుకున్నాడు.

బీర్కూర్‌లో గ్రామసభ


బీర్కూర్‌లో జీపీ కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

బీర్కూర్, అక్టోబరు 2: బీర్కూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. మొదటి గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సభ ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో చేపట్టబోయే పనులను గుర్తించారు. స్వచ్ఛతహీ కార్యక్రమంలో భాగంగా జీపీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. సిబ్బందికి ఇన్సూరెన్స్ పత్రాలను ఐడెంటిటీ కార్డులను జీపీ కార్యదర్శి గంగారాం అందించారు. ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది, కార్మికులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పితృ అమావాస్య


ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సందడి

మద్నూర్, అక్టోబరు 2: ఉమ్మడి మద్నూర్ మండలంలో పితృ అమావాస్య సందర్భంగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ప్రతీ ఏడాది నవరాత్రి ఉత్సవాలకు ముందు పితృ అమావాస్యను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా బుధవారం పితృ అమావాస్యను పురస్కరించుకుని పూర్వీకులు అందరినీ తలచుకుని వారి ఆత్మశాంతి కోసం పూజలు నిర్వ హించారు. వాటితో పాటు దానధర్మాలు చేశారు. అదేవిధంగా మండలం లోని సలాబత్పూర్ అంజనేయ స్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చి పూర్వీకుల పేరు మీద ప్రత్యేకపూజలు నిర్వహించారు.

లింగంపేట: మండలంలో బుధవారం మహాలయ అమావాస్యను ఘనంగా జరుపుకున్నారు. పూర్వికులకు ప్రత్యేక పూజలు చేసి పిండి వంటలతో నైవేద్యాలు సమర్పించారు. గాంధీ జయంతి కావడంతో చికెన్, మటన్ దొరకక పోవడంతో కొంత ఇబ్బందులు పడ్డారు.

గాంధారి సీహెచ్‌సీ వైద్యుడి సరెండర్

గాంధారి, అక్టోబరు 2: గాంధారి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మెడికల్ వైద్యుడిగా ప్రవీణ్ కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు ఆయనను సరెండర్ చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఆయన ఆసుపత్రిపై పలు విధాలుగా ఆరోపణలు రావడంతో అతనిని ఈ నెల 30న ఆరోగ్యశాఖకు సరెండర్ చేశారు. అతని స్థానంలో డీడీవోగా ఉప్పునూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కి బాధ్యతలు అప్పగించారు.

జిల్లాలో మహాత్మా గాంధీకి ఘన నివాళి


కామారెడ్డిలో గాంధీజీకి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


టీఎన్‌జీవోస్ నాయకులు


భిక్కనూరులో


లింగంపేటలో

కామారెడ్డి, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. దీంతో పాటుగానే లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలంతా శాంతియుతంగా మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియ, పట్టణ కాంగ్రెస్ యువజన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు, నాయకులు గురుకుల శ్రీనివాస్, గోనే శ్రీనివాస్, కౌన్సిలర్లు అన్వర్, అంజద్ అలీ, సలీం, ప్రసాద్, పాత శివకృష్ణమూర్తి, మాజీ కౌన్సిలర్లు జూలూరు సుదాకర్, బట్టు మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దిఖీ, భూమని బాల్‌రాజ్, చంద్రా రెడ్డి, బ్రహ్మనంద రెడ్డి, లక్కపతిని గంగాధర్ పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ ఉద్యోగుల నివాళులు

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీఎన్‌జీవోస్ ఉద్యోగులు గాంధీజీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో అందరూ పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి సాయిలు, కేంద్ర సంఘం కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు పోచయ్య, లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ రాజిరెడ్డి, కల్చరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, కామారెడ్డి అర్బన్ తాలుకా కార్యదర్శి శివకుమార్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు, కోశాధికారి లింగం తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి: పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ ఇందుప్రియ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ సుజాత, శంకర్, గిరిధర్, ఎస్సై పరివేజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నివాళులు..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాల రవి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షులు చెలిమెల భాను, జెర్సీ నర్సింహులు, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: మండలకేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లోని గాంధీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, ఆయా పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులు, యు వజన సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

లింగంపేట : లింగంపేట మండలంలో బుధవారం గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్‌తో పాటు పలువురు నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రవి, రాములు, అశోక్, ఎల్లమయ్య, ప్రసాద్, నారాయణలతో పాటు నాయకులు ఉన్నారు.

దోమకొండ : మహాత్ముడు గాంధీ చూపిన మార్గాన్ని ప్రతీ ఒక్కరూ అనుసరించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన చూపిన మార్గంలో ప్రతీఒక్కరు నడవాలన్నారు. పాత బస్టాండ్ వద్ద నాయకులు మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, అనంత్ రెడ్డి, అండెం శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంజలి, శ్రీనివాస్, బాపురెడ్డి, స్వామి, మధు, రామస్వామి గౌడ్, నర్సారెడ్డి,సుధాకర్, తహసీల్దార్ సంజయ్‌రావు, ఏపీవో రజని, మనోహర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


బాన్సువాడలో ప్రభుత్వ సలహాదారు పోచారం

గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన వ్యవసాయ సలహాదారు పోచారం

బాన్సువాడ : జాతిపిత, మహాత్మాగాంధీ చూపిన అహింస మార్గంలో ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పాల్గొన్నారు.

ఉమ్మడి మద్నూర్ మండలంలో..

మద్నూర్ : ఉమ్మడి మద్నూర్ మండలంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అధికారులు, నాయకులు నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ యువ నాయకులు గాంధీ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ ముజీబ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, ఎంపీడీవో రాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.


లింగంపేటలో..

పెద్ద కొడప్‌గల్‌లో..

పెద్ద కొడప్‌గల్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో గాంధీ జయంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య నాయకులతో పాటు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య నాయకులు శ్రీరాం సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, తహసీల్దార్ దశరథం, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, నాగిరెడ్డి, చిప్ప మోహన్, పండరి, సంజీవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

పెద్ద కొడప్‌గల్ : జుక్కల్ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్రోజ్, రాజు, రాహుల్ పాల్గొన్నారు.

బీర్కూర్: బీర్కూర్ మండలంలో వివిధ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీర్కూర్‌లో ఆర్యవైశ్య సంఘం, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ నాయకులు, లయన్స్ సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలామలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంది మల్లేష్, ఖలీల్, షైసాగౌడ్, చుంచు సాయిలు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని ఎండ్రియల్ గ్రామంలో లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.

నార్కోటిక్ డ్రగ్స్ కేసులో ముగ్గురి అరెస్టు

● పరారీలో ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌గౌడ్

● సీఐ, ఎస్సైలను అభినందించిన డీఎస్పీ శ్రీనివాసులు


వివరాలను వెల్లడిస్తున్న ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు

ఎల్లారెడ్డి, అక్టోబరు 2: నార్కోటిక్ డ్రగ్స్ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో లభించిన నార్కోటిక్స్ డ్రగ్స్ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వర్‌గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో గంజాయి, అల్ప్రాజోలం, సీహెచ్ తదితర మత్తు పదార్థాలు ఉన్నట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు పోలీసులు అతన్ని ఇంటికి వెళ్లి సోదాలు నిర్వహించగా ఈశ్వర్‌గౌడ్ ఇంట్లో ఐదు గ్రాముల ఆల్ప్రాజోలం లభించింది. ఇదే క్రమంలో ఈశ్వర్‌గౌడ్‌ను వరుసకు మేనమామ అయ్యే నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జాన్కమ్ పల్లికి చెందిన నారాగౌడ్ అనే వ్యక్తి వద్ద కూడా ఐదు గ్రామాలు అల్ప్రాజోలం సరఫరా చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో ఈశ్వర్ గౌడ్ ఇంట్లో పోలీసులు సోదాలు చేస్తుండగా ఐదు గ్రామాలు ఆల్ప్రాజోలంతో పాటు ఓ గూటిలో ఉన్న కవర్లో గంజాయి, సీహెచ్ కూడా లభించాయి. ఈ విషయమై ఈశ్వర్‌గౌడ్‌ను పోలీసులు విచారించగా కేవలం తన వద్ద దొరికిన ఐదు గ్రాముల అల్ప్రాజోలం మాత్రమే తనదని మిగతా గంజాయి, సీహెచ్‌లకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ఈశ్వర్‌గౌడ్ పోలీసులతో ఒక అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. అదే గ్రామానికి చెందిన మల్లొడ్డి శ్రీనివాస్ గౌడ్‌కు తనకు మధ్య గత డిసెంబర్ నెలలో చిన్న పాటి గొడవలు జరిగా యని అతను మనసులో కక్ష పెట్టుకుని తనను కేసులో ఇరికించాలన్న దురుద్దేశంతో తన ఇంట్లో గంజాయి, సీహెచ్‌లను ఉంచినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. గత నెల 27వ తేదీన గ్రామ పంచాయితీలో పని చేసే లక్ష్మణ్ అనే వ్యక్తి తమ ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించడం జరిగిందన్నారు. ఈ విషయం ఈశ్వర్‌గౌడ్ పోలీసులకు తెలపడంతో లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. తనకు శ్రీనివాస్‌గౌడ్ రూ.15 వేలు ఇచ్చి ఈశ్వర్‌గౌడ్ ఇంట్లో మత్తు పదార్థాలను పెట్టాలని చెప్పినట్లు లక్ష్మణ్ వెల్లడించారు. అలాగే తనకు గ్రామ పంచా యతీలో ఉద్యోగం పర్మినెంట్ అయ్యే విధంగా చూస్తానని శ్రీనివాస్ గౌడ్ హామీఇచ్చినట్లు లక్ష్మణ్ వెల్లడించారు. అనంతరం పోలీసులు ఈశ్వర్ గౌడ్, నారాగౌడ్, లక్ష్మణ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితుల నుంచి 290 గ్రాముల అల్ప్రాజోలం, 140 గ్రామాల సీహెచ్, 55 గ్రాముల గంజాయితో పాటు పది వేల నగదు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌గౌడ్ కోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు ఆయన స్పష్టంచేశారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్‌ను అభినందించడంతో పాటు వారికి నగదు బహుమతి అందించనున్నట్లు ఆయన తెలిపారు.

137 కిలోల గంజాయి దహనం


గంజాయిని దహనం చేస్తున్న పోలీసులు

కామారెడ్డి, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడిన 137 కిలోల గంజాయితో పాటు 5 గంజాయి మొక్కలను దహనం చేసినట్లు జిల్లా ఎస్పీ సింధూ శర్మ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పెద్దకొడప్‌గల్, దేవునిపల్లి, కామారెడ్డి టౌన్, రాజంపేట్, గాంధారి, సదాశివనగర్, నసురుల్లాబాద్, పోలీస్‌స్టేషన్ల పరిధిలో 15 కేసుల్లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ గంజాయిని బుధ వారం శాస్త్రీయ పద్ధతిలో శ్రీ మెడికేర్ సర్వీసెస్ పడకల్ తాండ జక్రాన్ పల్లి మండల పరిధిలో నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఠాణాల్లో నిల్వ ఉంచిన గంజాయి సరుకును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ మదన్‌లాల్, సీఐలు తిరుపతయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రూ. 9.29 లక్షలు కాజేసిన ఆన్‌లైన్ మోసగాళ్లు

కామారెడ్డి టౌన్ అక్టోబరు 2: కామారెడ్డి పట్టణానికి చెందిన కిషన్‌రావు అనే వ్యక్తికి గుర్తుతెలియని వ్యక్తులు ఢిల్లీ పోలీసులమంటూ ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడి రూ. 9.29 లక్షలు ఆన్‌లైన్ మోసగాళ్లు కాజేశారని పట్టణ పోలీసులు బుధవారం తెలిపారు. గత నెల 26న కిషన్‌రావుకు గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుంచి ఫోన్ చేసి మేము ఢిల్లీ పోలీసులమంటూ నీవు డ్రగ్స్ కేసులో మనీ ల్యాండరింగ్ కేసులో ఉన్నావని నిన్ను పట్టుకురావడానికి ఢిల్లీ నుంచి పోలీసులు వస్తున్నారంటూ బెదిరించారు. తిరిగి అదే నంబర్ నుంచి మర్నాడు ఫోన్ చేసి నిన్ను అరెస్ట్ చేయకుండా ఉండాలంటే అకౌంట్‌లో ఎన్ని డబ్బులు ఉన్నాయో అన్ని పంపాలని కేసు క్లియర్ అయిన తర్వాత ఆ డబ్బులను తిరిగి ఇస్తామని నమ్మబలికారు. 4 విడతలుగా రూ. 9.29 లక్షలు వారు చెప్పిన అకౌంట్‌కు పంపించాడు. ఆ తర్వాత అది మోసం అని గ్రహించి 1930కి కాల్ చేసి చెప్పడంతో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులు

లేబర్ కార్డును కలిగి ఉండాలి: ఏఐటీయూసీ

బాన్సువాడ, అక్టోబరు 2: తాపీ మేస్త్రీలు భవన నిర్మాణ కార్మికులు ప్రతీ ఒక్కరు తప్పకుండా లేబర్ కార్డును కలిగి ఉండాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు తెలిపారు. బుధవారం బాన్సువాడ మండలం కొత్తబాది గ్రామంలో తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు పాల్గొని మాట్లాడారు. తాపీ మేస్త్రీలు, నిర్మాణ రంగాల కార్మికులు లేబర్ కార్డు మన యూనియన్ ద్వారా ప్రతీ ఒక్క వ్యక్తి చేసుకోవాలని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి డెలివరీ, మ్యారేజ్ బెనిఫిట్స్ వర్తిస్తాయని, సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణాలకు కార్మిక శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సాయిలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


కొత్తబాదిలో సమావేశమైన తాపీమేస్త్రీలు

మూడు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ

● పోలీసులకు ఫిర్యాదు


అరేడు, అచ్చంపేట గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైన దృశ్యం

నిజాంసాగర్, అక్టోబరు 2: మండలంలోని ఆరేపల్లి, అరేడు, అచ్చంపేట గ్రామ శివారులోని వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంగళవారం రాత్రి చోరీకి గురయ్యాయి. దీంతో ట్రాన్స్‌కో అధికారులు నిజాంసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లలోని కాయల్స్ దొంగిలించి కెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ల బాడీని అక్కడే వదిలి వెళ్లినట్లు ఏఈ లక్ష్మణ్ పేర్కొన్నారు. మండలంలో తరచుగా ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు జరుగుతూ ఉండటంతో పోలీసులకు సవాల్‌గా మారింది. గతనెల రోజుల క్రితం పాల్పడిన దుండగులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన విషయం తెలిసింది. రైతులు గస్తీగా ఏర్పడి రాత్రివేళలో కాపలాగా ఉండాలని లక్ష్మణ్ తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	సరిపోదా శనివారం
దర్శన్	ఏఆర్ఎమ్
ప్రియా 35	మత్తు వదలరా-2

బాన్సువాడ

మహేశ్వరి	దేవర
వెంకటేశ్వర	సత్యం సుందరం

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

